జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం, 30, జూన్ 2024 | 9 పేజీలు

## పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



2లో..





# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న పవన్ కళ్యాణ్



2లో..

జగిత్యాల ప్రతినిధి : జూన్ 29 ( ప్రజాజ్యోతి ) : జగిత్యాల జిల్లా కొండగట్టు లోని పవిత్ర పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న స్వామి వారి దేవస్థానంలో ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు శనివారం రోజున కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంకు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రికి దర్శనమునకు వచ్చిన సందర్భంగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం పురోహితులు మేళతాళాలతో, పూర్ణకుంభంతో స్వాగతించారు.

## తెలంగాణలో ప్రతి ఊరికో మీ సేవా కేంద్రం




8లో..

శంకరపట్నం, జూన్ 29 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఊరికో మీ సేవా కేంద్రం ప్రతి గ్రామంలో మీ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్,రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. స్వయం సహాయక సంఘాల మహిళలకు వీటిని కేటాయించనుంది.

## అమర్ నాథ్ యాత్ర 52 రోజులు

శంకరపట్నం, జూన్ 29 (ప్రజా జ్యోతి): అమర్నాథ్ పుణ్యక్షేత్ర వార్షిక యాత్ర నేటి నుంచి ప్రారంభం కానుంది. 52 రోజులపాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 19తో ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 4,603 మంది యాత్రికులు కశ్మీర్కు చేరుకున్నారు. జమ్మూ కాశ్మీర్లోని భగవతి నగర్ బేస్ క్యాంపు నుంచి పయనమయ్యారు. ఇటీవల జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం,భారీ భద్రత ఏర్పాటు చేశారు. సాయుధ బలగాలతోపాటు సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిత్యం పర్యవేక్షిస్తున్నారు.



# పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి





**నవీన్ మిట్టల్ సి.సి.ఎల్.ఏ**

**పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి (ప్రజాజ్యోతి):**
జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను రానున్న 10 రోజులలో పరిష్కరించాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్,జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు.జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు.నవీన్ మిట్టల్,చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. జిల్లా కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో కొంత నెమ్మదించిన ప్రక్రియ ను వేగవంతం చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పెండింగ్ దరఖాస్తులను 10 రోజుల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ ,రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్ , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని అన్నారు.ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శక్తి యూనిట్లను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం వాసులు





**జగిత్యాల ప్రతినిధి : జూన్ 29 ( ప్రజాజ్యోతి ) :**
జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో మహిళ సంఘాల సభ్యులు నిర్వహిస్తున్న వివిధ మహిళ శక్తి యూనిట్లను జిల్లా జడ్జి నీలిమ సోదరీమణులు లలిత కుమారి,ధనలక్ష్మి సందర్శించారు. లక్ష్మీపూర్ గ్రామంలో మహిళ శక్తి, కోల్డ్ ప్రేస్ అయిల్,పిండి,మిర్చి గిర్ని,మినీ రా రైస్ మిల్లు,పెండ్లి కుండల తయారీ యూనిట్ మరియు మహిళ శక్తి కుట్టు కేంద్రం ని పరిశీలించి,వాటి తయారీ విధానంవివరాలు,పొందిన రుణం,మార్కెటింగ్, బ్రాండింగ్,ఆదాయం తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ గ్రామీణ మహిళలు మంచి మంచి ఆదయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అందుకు కృషి చేస్తున్న అధికారులను,సిబ్బంది,గ్రామ సంఘాల సభ్యులని అభినందించారు. అంతకు ముందు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు మహిళ శక్తి కుట్టు కేంద్రం ని పరిశీలించి రెండవ దశ స్కూల్ డ్రెసులు త్వరితగతిన కుట్టి అందివ్వాలని, మంచి మాడల్ కేంద్రం గా తీర్చి దిద్దాలని అన్నారు. వారి వెంట డిపియం వెంకటేష్, ఏపియం వి.గంగాధర్,సి.సి.బి. మరియా, మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు.సత్తవ్వ,వి.ఓ.ఏ.లు భాగ్యలక్ష్మి, రాజ్య లక్ష్మి,పలువురు యూనిట్ సభ్యులు,కుట్టు కేంద్రం సభ్యులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నో బ్యాగ్ డే

**అలరించిన బాలసభ కార్యక్రమం**

**అలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు**

**జమ్మికుంట, జూన్29( ప్రజా జ్యోతి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన బాలసభ సంస్కృతి కార్యక్రమాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను,తల్లిదండ్రులను అలరించాయి... తెలంగాణ ప్రభుత్వం ఆదేశం మేరకు విద్యాశాఖ విద్యార్థులను సాంస్కృతికంగా సాహిత్య పరంగా అభివృద్ధిపరిచేందుకై ప్రతినెల నాలుగవ శనివారము 'నో బ్యాగు డే'ను నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థుల్లో ఉన్న సృజణాత్మకత శక్తులను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమము ఉపకరిస్తుందని విద్యార్థిని విద్యార్థులు బాలసభను ఉపయోగించుకొని చక్కటి కవితలు, గేయాలు, పాటలు వినిపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపగా విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి నృత్యాలు, విద్యార్థులు పాడిన పద్యాలు గేయాలు అద్భుతంగా అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్, అవినాష్,ఐలయ్య విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న స్వామిని

# దర్శించుకున్న పవన్ కళ్యాణ్











మొదటి పేజీ తరువాయి

**ఈ మేరకు శనివారం రోజున కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంకు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రికి దర్శనమునకు వచ్చిన సందర్భంగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం పురోహితులు మేళతాళాలతో, పూర్ణకుంభంతో స్వాగతించారు.**



# ప్రైవేట్ స్కూల్లో దోపిడీకి సహకరిస్తున్న డిఇఓ పైన కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం



### – మండల భాజపా అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్

రామగిరి, జూన్ 29 (ప్రజాజ్యోతి) :

రామగిరి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో పెద్దపెల్లి విద్యాధికారి పైన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని మండల భాజపా అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్ తెలిపారు. రామగిరి మండలంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ ఇష్టారాజ్యంగా రేట్లు పెట్టుకొని పాఠ్యపుస్తకాలు, షూస్, యూనిఫామ్, పెన్నులు, పెన్సిల్ లను కూడా వదులకుండా అమ్ముతున్న పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి, మండల ఇన్చార్జి ఎంఈఓలు పట్టించుకునే దాఖలాలు లేవనీ, మామూలుకే పరిమితమై విద్యాశాఖ ను అవినీతి శాఖగా మార్చిన ఘనత పెద్దపెల్లి జిల్లా విద్యాధికారికే దక్కిందని రామగిరి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్ అరోపించారు. ఈ మేరకు సెంటినరీ కాలనీలో ఏర్పటూ చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇష్టారాజ్యంగా దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతూ విద్యాధికారులుగా చలామణి అవుతున్న ప్రభుత్వ అధికారులు ఇప్పటివరకు ఏ యొక్క పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవనీ, ప్రైవేట్ పాఠశాలలు ఇష్టరాజ్యాంగ ఫీజులు తీసుకుంటూ దోపిడీ చేస్తూ విద్యను కూడా అమ్ముకుంటున్నాయన్న ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యా వ్యాపారంతో పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం లేదనీ, చిన్న చిన్న గదులలో 50 నుంచి 60 మంది పిల్లల వరకు కూర్చోబెడుతు, కనీస మౌలిక సదుపాయాలైన టాయిలెట్స్, గ్రౌండ్, కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు చేయకుండా సామాన్యులపై ఫీజుల గుదిబండను మోపుతున్నారన్నారు. విద్యాబోధన చేసే సరియైన నైపుణ్యత గల టీచర్లు లేకుండానే నర్సరీ ఫీజు 13వేల నుండి పదవ తరగతి 36 నుంచి 40,000 వరకు వసూలు చేస్తున్నా, ఫీజు నియంత్రణ పై చర్యలు తీసుకోవడంలేదన్నారు. ప్రైవేటు పాఠశాలల అంతులేని దోపిడీకి సహకరిస్తున్న పెద్దపెల్లి జిల్లా డిఈఓ పైన కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, డిఈఓ, ఎంఈఓ లను సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటినరి కాలనీ టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మేరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్, కందుల రమేష్, పిట్టల అరుణ్ పాల్గొన్నారు.

# ప్రైవేటు వ్యక్తులను తట్టా బొగ్గును కూడా తీయనియ్యం

### బొగ్గు బ్లాక్ లను సింగరేణికి అప్పగించే వరకు మా పోరాటం
### కలిసి వచ్చే ఏ పార్టీతోనైనా పని చేస్తాం
### టీబీజీకేఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి

గోదావరిఖని , జూన్ 29 (ప్రజాజ్యోతి)

రాష్ట్రంలోని నూతనంగా ఏర్పడే బొగ్గు బావుల లో ప్రైవేటు వ్యక్తులు ఒక్క తట్టా బొగ్గును కూడా తీయనీయబోమని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి స్పష్టం చేశారు శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను కేంద్ర ప్రభుత్వం వేలం వేయకుండా ఆపాలని, సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని తాము పోరాటం చేస్తామని, కలిసివచ్చే ఏ పార్టీతోనైనా తాము కలిసి పనిచేస్తామని తేల్చి చెప్పారు. దీనిలో భాగంగానే యూనియన్ ను బలోపేతం చేసేందుకు నూతన కమిటీతో పునర్నిర్మించామన్నారు. ఇటీవలే హైదరాబాద్ లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో 81 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. అనుభవజ్ఞులు ,యువ కార్మికులను అన్ని సామాజిక వర్గాలకు తగిన ప్రాధాన్యతిస్తూ ఎన్నుకున్నట్లు రాజిరెడ్డి చెప్పారు.తమ యూనియన్ తలపెట్టే అన్ని పోరాటాలకు టిఆర్ఎస్ మద్దతు తెలిపిందని ,దశలవారీగా చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలలో పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొంటారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చినట్లు రాజిరెడ్డి వెల్లడించారు. బొగ్గుబ్లాక్ ల ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తో పాటు




సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కూడా ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని ఆరోపించారు. సింగరేణి మనుగడ, ఉనికి కోల్పోకుండా ఉండాలంటే బొగ్గు బ్లాగులు, సింగరేణికే అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని నాలుగు బొగ్గు బ్లాకులు సింగరేణికి అప్పగించే వరకు తమ పోరాటం ఆపేది లేదని, ఇందుకోసం అన్ని రాజకీయ ,కార్మిక సంఘాలతో పాటు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు మాదాసు రామమూర్తి, నూనె కొమురయ్య, జాహెద్ పాషా ,పర్లపల్లి రవి, చల్ల రవీందర్ రెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, రాజ్ కుమార్, జాఫర్ హుస్సేన్ రొడ్డ సంపత్ ,రాజేశం, పల్లె సురేందర్, పోలాడి శ్రీనివాస్, వాసర్ల జోసెఫ్ పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు చట్ట ప్రకారం నష్ట పరిహారం

### – అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

పెద్దపల్లి( రామగిరి), జూన్ 29 (ప్రజాజ్యోతి) :

వరంగల్ –మంచిర్యాల మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు, ఆస్తులు కోల్పోతున్న నిర్వాసితులకు చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంచిర్యాల–వరంగల్ జాతీయ రహదారి భూ నిర్వాసితులతో సమావేశమై వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ వరంగల్–మంచిర్యాల మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు చట్ట ప్రకారం వీలైనంత మేరకు అధికంగా నష్టపరిహారం వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణ అలైన్మెంట్ ను కేంద్రం పరిధిలోని సంస్థ నిర్ణయిస్తుందని, అలైన్మెంట్ మార్పు తమ చేతులలో ఉండదని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణం వల్ల తాము నష్టపోతున్నట్లు అందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించి చట్ట ప్రకారం పరిహారం అందజేస్తామని తెలిపారు. భూములకు చట్ట ప్రకారం రేటు చెల్లించడంతో పాటు, ఆ భూములలో



ఉన్న బోర్లు, బావులు, చెట్లు, మోటార్లు, ఇండ్లు, పైప్ లైన్ మొదలగు ఆస్తులకు విలువ కట్టి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, భూ నిర్వాసితులు, తదితరులు పాల్గొన్నారు.



# కౌన్సిల్ సమావేశాలకు మీడియాకు అనుమతి

జగిత్యాల ప్రతినిధి : జూన్ 29 ( ప్రజాజ్యోతి ) :

మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు మీడియాను అనుమతించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం హయాంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు మీడియాకు అనుమతిని నిషేధించిన విషయాన్ని పాత్రికేయులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా స్పందించిన జీవన్ రెడ్డి అప్పటికప్పుడు మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి, కమిషనర్ చిరంజీవి కి ఆదేశాలు జారీ చేస్తూ వెంటనే మీడియాను అనుమతించేందుకు మున్సిపల్ తీర్మానాన్ని చేపట్టాలని సూచించారు. జీవన్ రెడ్డి సానుకూలంగా స్పందించడం పట్ల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

## యావర్ రోడ్ 100 ఫిట్ల విస్తరణకు
# మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

### విస్తరణకు నిధులు మంజూరుచేపిస్తా
### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల ప్రతినిధి : జూన్ 29 ( ప్రజాజ్యోతి ) :



జగిత్యాల మున్సిపల్ అత్యవసర కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ,మున్సిపల్ కమిషనర్ చిరంజీవి తో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్లో పలు వార్డుల సమస్యల పై చర్చతో పాటు మున్సిపల్ ఎజెండా మరియు అదనపు ఎజెండా పాస్ చేశారు. కౌన్సిల్ సభ్యులు అదనపు ఎజెండా లో జగిత్యాల పట్టణ యావర్ రోడ్ 100 ఫిట్ల రోడ్ విస్తరణ అంశాన్ని కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి సీఎం తో ఉన్న చొరవతో నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. వారితో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వివిధ వార్డుల కౌన్సిలర్ లు ,తదితర నాయకులు ఉన్నారు.

## భద్రతతో పనిచేసే
# ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలి

### – ఏ.ఎల్.పి గని ని సందర్శించిన ఆపరేషన్స్ అండ్ పా డైరెక్టర్ ఎన్.వి.కే శ్రీనివాస్

రామగిరి, జూన్ 29 (ప్రజాజ్యోతి) :

భద్రతతో పనిచేసే ఉత్పత్తి లక్ష్యలను సాధించుకోవాలనీ ఏ.ఎల్.పి గని ని సందర్శించిన ఆపరేషన్స్ అండ్ పా డైరెక్టర్ ఎన్.వి.కే శ్రీనివాస్ అన్నారు. శనివారం ఏఎల్పీ గనినీ ఆయన సందర్శించారు. లాంగ్ వాల్, బోల్టర్ మైనింగ్ పనితీరుపై ఏపిఏ జీఎం కె.వెంకటేశ్వర్లు, పి.ఓ కే.నాగేశ్వరరావులతో పాటు సంబధిత అధికారులలో చర్చించిన ఆయన 3 సిమ్ పంచ్ ఎంట్రీ పనులను పరిశీలించి భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్వీకే శ్రీనివాస్ మాట్లాడుతూ అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్ రావు, ఓసిపి–3 పిఓ రాధాకృష్ణ, ఓసిపి–2 పిఓ రాజేందర్, ఏఎల్పీ ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘు రాం, ఎస్ఓఎం కె.జనార్ధన్ లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బుక్స్ స్టాల్‌లో కార్పొరేషన్ అధికారులు తనిఖీలు




### అనుమతి లేకుండా పుస్తకాల విక్రయం పై జరిమానా

**గోదావరిఖని , జూన్ 29, (ప్రజాజ్యోతి)**

డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా అనధికారిక%శీ%గా పుస్తకాలు విక్రయిస్తున్న బుక్ స్టాల్ నిర్వాహకులకు మునిసిపల్ అధికారులుషన్ శనివారం జరిమానా విధించారు. పవర్ హౌస్ కాలనీ లో ఒక నివాసగృహంలో పుస్తకాలు నిలువ చేసి శ్రీ స్టూడెంట్ బుక్ పాయింట్ పేరుతో విక్రయాలు జరుపుతూ మీ సేవలో డి అండ్ ఓ లైసెన్స్ కోసం నగర పాలక సంస్థ కు దరఖాస్తూ చేసుకున్నారు.హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ,శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వెళ్లారు. నిర్వాహకులు లైసెన్స్ కోసం ఆన్లైన్ లో తప్పుడు కొలతలు నమోదు చేసినట్లుగా గుర్తించారు.దీంతో నిర్వాహకులకు తెలంగాణ మునిసిపల్ చట్టం-2019 ప్రకారం నిర్ణీత రుసుముకు 25 రెట్ల రూ 13,500/- జరిమానా విధించారు.నివాస ప్రాంతంలో వ్యాపార నిర్వహణ, లైసెన్స్ కోసం ఆన్ లైన్ లో తప్పుడు కొలతలు నమోదు చేయడం కారణంగా పుస్తకాల దుకాణానికి జరిమానా విధించినట్లు నగర ప్లెక్క్ సంస్థ అధికారి కిరణ్ తెలిపారు

# రైతు బంధు పథకం పై రైతులతో సర్వసభ్య సమావేశం

**జమ్మికుంట, జూన్29( ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయ సాగుకు పెట్టుబడి సాయం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అందించే రైతు బంధు పథకం పై కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సలహాలు సూచనలు తెలుసుకొనుటకు హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ సుగుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో తుమ్మనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులు పాల్గొని రైతుబంధు పథకము పై రైతుల మాట్లాడుతూ రైతుల సాగు చేస్తున్న ప్రతి గుంటకి పెట్టుబడి సహాయం అందించాలని రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ ప్రదేశాలకు రైతుబంధు కట్ చేసి రైతులకు యధావిధిగా పెట్టుబడి సహాయం అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన రైతుబంధు నిధులు ఈ వానాకాలం సీజన్ నుంచి అందించాలని రైతులు కోరారని చైర్మన్ సుగుణాకర్ రెడ్డి తెలిపారు..ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సుగుణాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వజ్జపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి సునీల్ రెడ్డి,సహకార సంఘం అధికారి మనోజ్ కుమార్,మాజీ



సర్పంచ్ ప్రతాప్ రెడ్డి,తుమ్మనపల్లి ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు..

# పబ్లిక్ హెల్త్, సివిల్ డిపార్ట్ మెంట్ లో సర్వోత్తమ్ రెడ్డి సేవలు మరువలేనివి

### పదవి విరమణ మహోత్సవంలో బిజెపి నాయకులు

**జమ్మికుంట, జూన్29( ప్రజా జ్యోతి ):**

హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన నరెడ్ల సర్వోత్తమ్ రెడ్డి పబ్లిక్ హెల్త్, సివిల్ డిపార్ట్ మెంట్ లో పనిచేసి శనివారం పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ సర్వోత్తమ్ రెడ్డి చిన్ననాటి నుండి క్రమశిక్షణ గల వ్యక్తిగా పేరు సంపాదించుకున్నాడని, తాను చేసిన ఉద్యోగంలో తోటి ఉద్యోగులతో పాటు బంధుమిత్రులలో కూడా మంచి పేరు సంపాదించుకోవడం గొప్ప విషయమని కొనియాడారు... సర్వోత్తమ్ రెడ్డి ఒక పక్క ఉద్యోగం చేస్తూనే 2021 లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ధర్మం వైపు నిలబడాలనే ఉద్దేశంతో మాజీ మంత్రి ఈటల రాజేందర్ కి వెన్నుదన్నుగా నిలబడ్డారని కొనియాడారు. సర్వోత్తమ్ రెడ్డి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి బీజేపీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు... సర్వోత్తమ్ రెడ్డి వారి శేష జీవితంలో ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభివృద్ధికి వారి సేవలు ఉపయోగపడతాయని సంపత్ రావు



ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడిమల్లేష్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, భోగంపాడు ప్యాక్స్ వైస్ చైర్మన్ మహమ్మద్ షఫీ,కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్,బీజేవైఎం నాయకుడు మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయింపు

### ప్రతి వార్డుకు 5లక్షల నిధులు
### కూరగాయల మార్కెట్ నిర్మాణానికి బడ్జెట్
### వర్షాకాలం శానిటేషన్ పనులకు నిధుల ఏర్పాటు

**జమ్మికుంట, జూన్ 29 (ప్రజా జ్యోతి ):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల అభివృద్ధికి నిధులను కేటాయింపు చేసి సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు తీర్మానాలు చేసి ఆమోదం తెలిపారు..జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా సర్వసభ్య సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో 47 అంశాల తీర్మానం పై కౌన్సిలర్స్ ఆమోదం తెలిపారు.మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో ప్రతి వార్డుకు 5లక్షల నిధులు అభివృద్ధి పనుల కొరకు కేటాయించినట్లు మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు తెలిపారు..జమ్మికుంట లో కూల్చివేసిన పాత కూరగాయల మార్కెట్ స్థానంలో నూతన మార్కెట్ సముదాయ నిర్మాణానికి 1 కోటి 86 లక్షలు నిధులు కేటాయించారు..పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద ఉన్నటువంటి డబ్బాలలో కొన్నింటిని తీసి వేయాలని పాలకవర్గం తీర్మానం చేశారు.. వర్షాకాలంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నిధులు కేటాయించారు.. ముఖ్యంగా రుద్రభూమి అభివృద్ధి కొరకు 50 లక్షల రూపాయల నిధులను కేటాయించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, వైస్ చైర్మన్ దేశిని స్వప్న- కోటి, మేనేజర్ భూపాల్ రెడ్డి, కౌన్సలర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# యావర్ రోడ్ విస్తరణకు నిధులు మంజూరి చేయాలి

### కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్



**జగిత్యాల ప్రతినిధి : జూన్ 29 ( ప్రజాజ్యోతి ) :**

జగిత్యాల పట్టణ మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుతోపాటు యావర్ రోడ్డును 100 ఫీట్ల మేర విస్తరణ చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు నిమిత్తం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వినతిపత్రం అందజేశారు.

# జిల్లా బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలి

**- జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు**

**కోరుట్ల జూన్ 29 (ప్రజాజ్యోతి)**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో జూలై 01,వ తేదీ సోమవారం రోజున నిర్వహిస్తున్న జిల్లా బీఆర్ఎస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) హాజరు కానున్నారని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు.

# కానిస్టేబుల్ సస్పెండ్


**రామగిరి, జూన్ 29 (ప్రజాజ్యోతి) :**

పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ శనివారం రామగుండం పోలీస్ కమీషనర్, ఐజీ ఏం.శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ రామగిరి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పీసీ 114 సిహెచ్.సదానందం క్రమశిక్షణ రాహిత్యంగా, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ రాహిత్యంగా, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, పోలీస్ వ్యవస్థ ప్రతిష్ట కి భంగం కలిగే విధంగా ఎవ్వరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** వేములవాడ మున్సిపల్ పరిధిలోని గ్రామ పంచాయతీల కార్మికులు సమస్యలను పరిష్కరించాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ వైప్ ఆది శ్రీనివాస్ కు శనివారం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కేఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కల్లపల్లి నర్సయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ దుంద్రపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి





**రోడ్ భద్రత – ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలి**
**జిల్లాలో మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్,విత్ ఔట్ లైసెన్స్, నెంబర్ ప్లేట్,డ్రంక్ అండ్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్ లపై స్పెషల్ డ్రైవ్**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా,నెంబర్ ప్లేట్ లేకుండా, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారిపై,డ్రంక్ అండ్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్ లపై, నిబంధనలకు విరుద్ధంగా సైరైన్ ఉపయోగించే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మైనర్ డ్రైవింగ్ కేసులు 414 , లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు831, సేల్ ఫోన్ డ్రైవింగ్ 163 , నెంబర్ ప్లేట్ లేకుండా నడిపే వాహనాలను 558 గుర్తించి వాటికి నుంబెర్ ప్లేట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని,మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 334 , బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై 326 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూవాహనాల తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయడం మా ముఖ్య ఉద్దేశ్యం కాదని, కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమని, ప్రతి ఒక్కరు క్షేమంగా గమ్య స్థానాలు చేరుకోవాలనే ఉద్దేశ్యంతో తనిఖీలు చేపట్టాడాం జరుగుతుందని కావున ప్రజలు రోడ్డు , ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్ ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు, వాహనాల యజమానులకు సూచించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం అని నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వాహనాదారులు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని లైసెన్స్ లేనియెడల ప్రమాదాలు జరిగిన సందర్భంల్లో వర్తించే ప్రమాద భీమాలు వర్తించయని అన్నారు. ప్రతి వాహనదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవడం వలన దొంగ వాహనాలను గుర్తించవచ్చునని అన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆది శ్రీనివాస్ పరామర్శ

**కోనరావుపేట జూన్ 29 (ప్రజా జ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన అనుముల రాజేశం అనే వ్యక్తి లారీ డ్రైవర్ గా పనిచేస్తూ హఠాత్తుగా గుండె పోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, వారి కుమారుడి పై చదువులకు తగిన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బోయిని దేవరాజు,పంతుల్ నాయక్ తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇకనైనా నీ వైఖరి మార్చుకో

**తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు**

**జమ్మికుంట, జూన్29( ప్రజా జ్యోతి):**
తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై మనుకోట లో రాలురువ్విన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శించే నీస్తాయి లేదని,ఇది నీకే సిగ్గుచేటు అని ఇకనైనా నీ వైకరి మార్చుకోపోతె హుజరాబాద్ నియోజకవర్గం నుండి నిన్ను తరిమికొట్టె సమయం వస్తుందని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ రాచపల్లి సాగర్ మండిపడ్డారు.. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచపల్లి సాగర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుం టున్నాడాని అన్నారు.. హుజురాబాద్ నియోజకవర్గం మానేరు వాగు ప్రాంతం నుండి ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడు వేల టన్నుల ఇసుక తరలించి ఈ ప్రాంతాన్ని ఎడారి పాలు చేసి రోడ్లన్నీ నాశనం చేసిన నువ్వు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించడం తగదని హెచ్చరించారు..ఎలక్షన్ సమయంలో నియోజకవర్గ అభివృద్ధి కి వెయ్యి కోట్లు తెచ్చి హుజరాబాద్ నియోజకవర్గాని అబివృద్ధి చేస్తా అని వాగ్దానం చేసి అభివృద్ధిని గాలికి వదిలేసి రోజుకో కట్టు కథలతో పబ్బం గడుపుతున్నవాని నియోజకవర్గ అభివృద్ధికి గడిచిన ఆరు నెలల్లో ఏం చేసావో చూపించాలని ప్రశ్నించారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, శనిగరపు తరుణ్,రాచపల్లి అజయ్,శనిగరపు రమేష్,రాచపల్లి అశ్విన్,దాసరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



# మద్యం సేవించి వాహనం నడిపిన ఆరుగురు వ్యక్తులకు జైలు శిక్ష జరిమానా

**కరీంనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ కరీం ఉల్లా ఖాన్**

**ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్:**
కరీంనగర్ పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన (28) మంది వ్యక్తులను కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు శనివారం కరీంనగర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ అందులో నుండి ఒక వ్యక్తికి పదిరోజుల జైలు శిక్ష, ఒక వ్యక్తికి ఏడు రోజుల జైలు శిక్ష మరియు నలుగురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష మరియు మొత్తం 13,500,జరిమానా విధించడం జరిగింది. మరియు మిగతా ఇరవై రెండు మంది వ్యక్తులకు 36,000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇప్పటి వరకు ఈ సంవత్సరములో నూట ఎనబై ఐదు 185 మంది వ్యక్తులకు జైలు శిక్ష పడిందని కావున మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అదేవిధంగా జైలు శిక్షకు గురి కావద్దని, జైలు శిక్ష పడిన వ్యక్తుల యొక్క లైసెన్స్ లు కూడా సస్పెండ్ చేయడానికి ఆర్టీవో కార్యాలయానికి సిపారసు చేయడం జరుగుతుందని కరీంనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ కరీం ఉల్లా ఖాన్ తెలిపారు.

# డిఎస్ మృతి పట్ల సంతాపం తెలిపిన టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి



**కోరుట్ల జూన్ 29 (ప్రజాజ్యోతి)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ సమయంలో డిఎస్ కీలక పాత్ర పోషించారనీ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీకి డిఎస్ అందించిన సేవలు చిరస్మరణీయమనీ కొనియాడారు. సుధీర్ఘకాలం తన రాజకీయ జీవితంలో ప్రజా సేవకు అంకితమయ్యారని, ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. డిఎస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# గ్రామాల్లో మొక్కలు నాటిన బిజెపి కార్యకర్తలు

- **మండలం బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి**

**జమ్మికుంట, జూన్29( ప్రజా జ్యోతి):**
బిజెపి ఆవిర్భావ స్ఫూర్తిదాత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపులో మేరకు శనివారం ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాలలో బిజెపి నాయకులు మొక్కలు నాటారని ఇల్లందకుంట మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు..ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బిజెపి ఆవిర్భావ స్ఫూర్తిదాత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకొని బీజేపీ ప్రతి కార్యకర్త నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పచ్చని చెట్లు ప్రగతి కి మెట్లు అని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లను నాటి సంరక్షించాలని తెలిపారు. చెట్లు నీడ నివ్వడమే కాకుండా పర్యావరణ కు రక్షణగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కందాల రాజేందర్, మల్యాల మాజీ సర్పంచ్ గురుకుల సాంబన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆరెల్లి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు పుట్ట శ్రీధర్, తిప్పరబోయిన సమ్మయ్య, అనిల్, కొత్త శ్రీనివాస్, చంద్రమౌళి, ఓదెలు, మల్లయ్య,యుగంధర్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు..



# జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయాలి

**– డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ .**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించి వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వీర్నపల్లి మండలకేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) అధ్వర్యంలో యువజన సర్వే నిర్వహించారు. ఈ సర్వే కార్యక్రమానికి హజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలండర్ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఎన్నికల హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు అన్నింటికి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలను చేపట్టాలన్నారు. ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నాలుగువేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేయడంతో తీవ్రమైన ఇబ్బందులుపడ్డారు .కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా నిరుద్యోగ యువతకు పారదర్శకంగా ఉద్యోగాల నియమకాలు చేపట్టాలన్నారు. (గ్రూప్స్ పోస్టులను పెంచి భర్తీ చేయలన్నారు. అదేవిధంగా గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వలేదని, ఉద్యోగ నియామక పత్రాలు అందుకొని దాదాపు నాలుగునెలలు గడుస్తున్నా వారికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లికేజీ కావడంతో 24 లక్షల మంది విద్యార్థులు, తల్లితండ్రులు భయాందోళనలో ఆవేదనలో ఉన్నారని, పార్లమెంట్ సమావేశాలలో ప్రధాని మోడీ నీట్ స్కామ్ పై స్పందించకపోవడం దారుణమని ఆన్నారు. నీట్ స్కామ్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ, ఎన్.టీ.ఏ ను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలకు నీట్ నిర్వహణ ఇవ్వాలని, పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా యువత సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నామని సమస్యల పరిష్కారానికై డివైఎఫ్ఐ అధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాంతుల మహేష్, మల్లారపు అరుణ్ కుమార్, నాయకులు క్యారం రాకేష్, గడ్డి నరేందర్, క్రాంతి, మనోజ్, రమేష్ చంద్ర, బత్తుల అంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**మండలంలో బ్రిడ్జిల నిర్మాణం చేసే బాధ్యత నాదే**

**కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కోనరావుపేట జూన్ 29(ప్రజా జ్యోతి):**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో 127 మంది లబ్ధిదారులకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి లతో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కోనరావుపేట మండలాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని, నిస్సహాయులకు సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉంటే వాటిని తప్పకుండా కొనసాగిస్తామని అందుకు ఉదాహరణ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ వంటి సంక్షేమ పథకాలను ఇప్పటికీ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని, ప్రజలకు మెరుగైన ప్రజా పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. తను మండల ప్రజా ప్రతినిధిగా ఉన్నప్పుడే కోనరావుపేట, మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు 2005 సంవత్సరంలోనే శ్రీకారం చుట్టానని అన్నారు. అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్ ను అప్పట్లోనే ఏర్పాటు చేశామన్నారు. కోనరావుపేట మండలానికి కావలసిన బ్రిడ్జిల నిర్మించే బాధ్యత నేనే తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తుందని మండలాన్ని రాజకీయాలకతీతంగా మండలాన్ని అభివృద్ధి పథంలో నిలిపే బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయప్రకాశ్ రావు, ఎంపిపి ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత శ్రీనివాస్, ఎంపిటిసిలు షేక్ యశ్మీన్ పాషా, పల్లె మంజుల రవీందర్, నరసింహ చారి, ఇస్తారి ప్రవీణ్, లింగంపల్లి లక్ష్మి, ఫ్యాక్స్ చైర్మన్లు సంకినేని రామ్మోహన్ రావు, బండ నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కచ్చుకాయల ఎల్లయ్య, నాలుక సత్యం, చేపూరి గంగాధర్, బైరాగోని నందు గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పదవి విరమణ

**ముత్తారం జోన్, 29 ( ప్రజా జ్యోతి)**

శనివారం మండల కేంద్రం లోని జూనియర్ కళాశాల లో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న లాయకత్ అలీ పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సుదాటి రవీందర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాయకత్ అలీ ని పూల మాల శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పని సరి అన్నారు. ఒక ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్ది ప్రయోజకులను చేసిన ఆయన శేష జీవితం బాగుండాలని అన్నారు. అదే విదంగా కళాశాల లెక్చరర్ లు ప్రిన్సిపల్ కు సన్మానం చేసి తమ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం లాయకత్ అలీ మాట్లాడుతూ ఉద్యోగ సమయంలో ఎవ్వరిని అయినా ఇబ్బంది పెడితే తప్పుగా భావించ వద్దు అని కేవలం విద్యార్థులు భవిష్యత్ కోసం మాత్రమే అలా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో మంథని బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీంతో పాటు జిల్లాలోని పలు కళాశాల ల ప్రిన్సిపాల్ లు ఉన్నారు.



## జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు

# అధైర్యపడవద్దు

**పెటా జిల్లా అధ్యక్షుడు పడాల విశ్వప్రసాద్**

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 29 ( ప్రజాజ్యోతి ) :**



జగిత్యాల జిల్లాలో అర్హత ఉండి జిల్లాలో పోస్టు మిగిలి ఉంటే వారందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు పెటా జిల్లా అధ్యక్షుడు పడాల విశ్వప్రసాద్ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులందరూ అధైర్య పడకూడదని జగిత్యాల జిల్లా లో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులందరికి కూడా వెంటనే ప్రమోషన్స్ రానున్నాయని దీనికి సంబంధించిన డాటాను జిల్లా విద్యాధికారుల వద్ద నుండి వారు సేకరించి పరిశీలిస్తున్నారని కావున ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు.

## పేద వైద్య విద్యార్థులకు శాపంగా మారిన

# నీట్ లీకేజీ పరీక్ష

- విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తున్న తెలంగాణ సీఎం
- మొండి వైఖరితో కేంద్ర ప్రభుత్వం

**జమ్మికుంట, జూన్29( ప్రజా జ్యోతి):**

దేశవ్యాప్తంగా డాక్టర్ కావాలనే పేద మెరిట్ విద్యార్థులకు నీట్ పేపర్ లీకేజీ తో వైద్య విద్యలో అన్యాయం జరిగిందని బిఆర్ఎస్వి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ అన్నారు..జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్వి నాయకులు కొమ్ము నరేష్, హరీష్ వర్మ మాట్లాడుతూ సుమారు 24 లక్షల వైద్య విద్యార్థుల భవిష్యత్తు లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు.. గత కొన్ని రోజులుగా నీట్ పరీక్ష పేపర్ లీకేజీ తో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, వామపక్ష విద్యార్థి సంఘాలు అనేక పోరాటాలు చేసి ధర్నా రాస్తారోకోలు చేసిన నిమ్మకు నీరెత్తనటిగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు.. కేవలం తెలంగాణ లోనే సుమారు 70 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పదేశరని అన్నారు.. కేంద్రంలో పార్లమెంటు సమావేశాలలో ప్రతిపక్ష నేతలకు నీట్ పరీక్ష అవకతవకలపై మాట్లాడే అవకాశం కూడా కేంద్ర ప్రభుత్వం కల్పించ కుండా మొండి వైఖరి తో వ్యవహరిస్తుందని అన్నారు...కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ నీట్ అవకతవకులపై పార్లమెంట్ లో మాట్లాడితే కనీసం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు మెదపకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు... అధికారంలోకి రావడం కోసం అనేక వాగ్దానాలు చేసి నిరుద్యోగులను విద్యార్థులను ఉసిగొలిపి అధికారం పొందిన తర్వాత విద్యార్థులను నిరుద్యోగులను ఉద్యోగులను విస్మరించిన రేవంత్ రెడ్డికి త్వరలోనే తగు బుద్ధి చెప్తారని అన్నారు.. రాబోయే రోజులలో విద్యార్థుల తల్లిదండ్రులను ఏకం చేసుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.. తెలంగాణ బీజేపీ ఎంపీ లు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, అరవింద్ ఎందుకు విద్యార్థులకు న్యాయం జరిగే దిశగా పోరాటం చేయడం లేదని ప్రశ్నించారు... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు రాపర్తి అరవింద్ గౌడ్, చింతల కౌశిక్, పర్లపెల్లి శ్రీనివాస్, పాతకాల అజయ్, పాకాని రమేష్ తదితరులు పాల్గొన్నారు..



# పెండింగ్ ధరణి దరఖాస్తులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి

**దరఖాస్తులను క్లీయర్ చేయడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవు**

**క్షేత్రస్థాయిలో పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని సారించాలి**

**సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

రెవెన్యూ అధికారుల పరిదిలో ఎటువంటి పెండింగ్ దరఖాస్తులు ఉండకుండా కలెక్టర్ లు పర్యవేక్షించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి, ఇతర దరఖాస్తుల పరిష్కారం వివిధ రెవెన్యూ సంబంధింత అంశాలపై సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్ లు, ఇతర రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో జూన్ 15 నుంచి 28 వరకు పరిష్కరించిన దరఖాస్తులతో పాటు పరిష్కరించాల్సిన దరఖాస్తుల వివరాలను గురించి వాకబు చేశారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మరో వారంలోగా పెండింగ్ దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని, క్లియర్ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. కలెక్టర్ లు వారి జిల్లా పరిదిలోని ప్రతి మండలం వారిగా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వాటిని క్లీయర్ చేయాలని సూచించారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్, మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. దరఖాస్తులపై చర్యలు తీసుకోవడంలా ఎదురయ్యే సందేహాలను పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం



పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థల ఏర్పాటుకు అనుకూలంగా స్థలాన్ని గుర్తించాలని అన్నారు. వీడియో సమావేశంలో సిసిఎల్ ఏ కమీషనర్ తో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, జిల్లాలో దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించడం జరుగుతుందని, దరఖాస్తుల పరిష్కారంపై సిసిఎల్ఏ జారీ చేసే ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పరిష్కరించాల్సిన దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టిని సారించి అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించి వారంలోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. సింగిల్ అప్లికేషన్ కూడా తహసీల్దార్ లాగిన్లో పెండింగ్ ఉండకూడదు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలోని తహసీల్దార్ లాగిన్లో ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ ఉండకూడదని జిల్లా కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసీల్దార్ రోజుకు 200 పై దరఖాస్తులపై చర్యలు తీసుకొని ఆర్డిఓ నుండి జేసి ద్వారా కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తులను గురించిన వివరాలను తెలుసుకోవడం జరుగుతుందని, తహసీల్దార్ లాగిన్ నుండి పై అధికారులకు పంపించే ముందు దానికి సంబంధించి జతపరచాల్సిన ధృవీకరణలు, రిమార్కులను మరోసారి సరిచూసుకోవాలన్నారు. దరఖాస్తులు ఎక్కువగా ఉన్నట్లయితే మరింత సమయాన్ని కేటాయించడంతో పాటు, సెలవు రోజులలో కూడా వాటిని పరిష్కరించాలని పేర్కొన్నారు. దరఖాస్తును తిరస్కరించడానికి ముందు దానిని రిటర్న్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డిఓ లు మహేశ్వర్, రమేష్ లు, తహసీల్దార్ లు, సంబంధిత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పరామర్శ

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**



సతీమణి మరణంతో విషాదంలో ఉన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబాన్ని దామెర సత్యం, విజయ భాస్కర్, దండి రవీందర్,, నిమ్మల సుధాకర్, అనంతుల రమేష్ లు పరామర్శించారు. ఆల్వాల్ లోని ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం నివాసానికి చేరుకొని రూపదేవి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు .

## మాజీ పిసిసి అధ్యక్షుడు డి శ్రీనివాస్ మృతి పట్ల

# నగర కాంగ్రెస్ ఘన నివాళి

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**



మాజీ పిసిసి అధ్యక్షుడు డి శ్రీనివాస్ మృతి పట్ల నగర కాంగ్రెస్ కార్యాలయంలో శనవారం డి శ్రీనివాస్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేసిన డి శ్రీనివాస్ మరణించడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్,కుర్ర పోచయ్య,షబానా మహమ్మద్,షేక్ షేహెన్ష,పెద్దిగారి తిరుపతి, గంగుల దిలీప్,జ్యోతి రెడ్డి,హసీనా,కీర్తి కుమార్,అశ్రఫ్,మెరాజ్,మహమ్మద్ భారీ,మాసుం ఖాన్,హనీఫ్,బషీర్,విష్ణ వర్ధన్,రాజకోటి,ఆశిష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియంత పాలన పోయింది ప్రజాపాలన వచ్చిందని ప్రజలు సంతోష పడుతుంటే అంత అక్కసు ఎందుకు

**ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉంది**
**మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలో**
**బండకేసి కొట్టినా ఇంకా బుద్ధి రాలేదా**
**పథకాలు ప్రకటించి మోసం చేయడం**
**కేసిఆర్ కే సాధ్యం**
**నూరు ఆరైన ప్రజలకిచ్చిన**
**వాగ్దానాలను నెరవేర్చి తీరుతాం**
**ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్**
**చదవడం కాదు వాస్తవాలను తెలుసుకోండి**
**ఇంఛార్జి మంత్రి సమీక్ష ఎప్పుడు**
**అవసరమో అప్పుడే చేస్తారు**
**బిఆర్ఎస్ నాయకుల తీరును ఖండించించిన సుడా**
**చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు**
**కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

బిఆర్ఎస్ నియంత పాలన మాకొద్దు కాంగ్రెస్ ప్రజా పాలన ముద్దు అని ప్రజలు ఒక్కసారి కాదు మొన్నటి పార్లమెంట్ ఎన్నికలతో రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీని బండకేసి కొట్టినా బుద్ధిరాని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రజాపాలనను విమర్శిస్తున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుతూ ముందుకెళ్తున్న రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే ముందు ఒక్కసారి గత బిఆర్ఎస్ పాలనలో ప్రజలను ఎన్ని రకాలుగా మోసం చేసింద్రో ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివే నాయకులు ప్రజల వద్దకు వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలని నరేందర్ రెడ్డి అన్నారు.ఇప్పటికే ఉచిత బస్సు సౌకర్యం,రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,పదిలక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం,అయిదు వందలకు గ్యాస్ సిలిండర్ అమలు జరుగుతున్నాయని ఆరు నూరైనా ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేర్చే చిత్తశుద్ధి గల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇంఛార్జి మంత్రి ఎప్పుడు సమీక్ష చేయాలో బిఆర్ఎస్ నాయకులు నిర్ణయించేది కాదని ప్రజా పాలనలో ప్రజలకు ఎప్పుడు ఏది అవసరమో మాకు తెలుసని నరేందర్ రెడ్డి అన్నారు.పది సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు ఇవ్వనోల్లు రేషన్ కార్డులు ఇస్తలేరని మాట్లాడడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ నాయకుల వైఖరి దయ్యాలు వేదాలు వల్లించినట్టుందని నరేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని ఉనికి కాపాడుకోవడం కోసం పాపం బిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి తంటాలు పడుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అబ్దుల్ రెహమాన్,కుర్ర పోచయ్య, పోరండ్ల రమేష్,షబానా మహమ్మద్,షేక్ షేహెన్ష,కొట్టే ప్రభాకర్, గంగుల దిలీప్,పాంద్రాల లింగమూర్తి, దీకొండ శేఖర్ బాబు,మామిడి సత్యనారాయణ రెడ్డి, మిరాజ్, అష్రాఫ్, ఆమెర్, మాసుం ఖాన్,జమీల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ గడ్డ వంశీకృష్ణను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్

**సుల్తానాబాద్ జూన్ 29 (ప్రజా జ్యోతి)**

పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో భారీ మెజార్టీతో గెలుపొంది పార్లమెంటులో ప్రమాణ స్వీకారం అనంతరం సుల్తానాబాద్ పట్టణానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎమ్మెల్యే విజయ రమణారావును పూసల చౌరస్తా వద్ద ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా





**పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ**
**సుల్తానాబాద్ జూన్ 29 (ప్రజా జ్యోతి)**

ప్రజల సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తానని పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు పార్లమెంట్లో ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా పెద్దపల్లి పార్లమెంట్ వస్తున్న సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని పూసల చౌరస్తా వివేక్ వెంకటస్వామి విగ్రహం వద్ద ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ నాయకులు, కాక విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి చేస్తానని తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ కాకకు తగ్గ మనవడిగా పెద్దపల్లి పార్లమెంట్లో వంశీకృష్ణ నిలిచాడని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని తెలియజేశారు ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పలువురు ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను ఎమ్మెల్యే విజయ రమణారావును ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ అంతటి అన్నయ్య గౌడ్ అబ్బాయి గౌడ్ చిలుక సతీష్ రవి చింతల రాజు దున్నపోతుల రాజయ్య రఫిక్ అమీర్ శెట్టి తిరుపతి అమీర్ శెట్టి రాజలింగం శ్రీనివాస్ పల్లె సురేష్ మస్రత్ సతీష్ సజ్జత్ పోశం దేవేందర్ ప్రకాష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రానికి 2 అవార్డులు

**రామగిరి, జూన్ 29 (ప్రజాజ్యోతి) :**



కృషి విజ్ఞాన కేంద్రాల వార్షిక జోనల్ వర్క్ షాప్ లో రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన్ కేంద్రం రెండు అవార్డులను గెలుచుకుందనీ కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, ప్రోగ్రాం కో ఆర్డినేటర్, ఎంఎం హెడ్ డాక్టర్ ఏ.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రామగిరి ఖిల్లా జూన్ 25 నుండి జూన్ 27 వరకు రాజమండ్రి లోని జాతీయ పొగాకు పరిశోధన సంస్థలో జరిగిన కృషీ విజ్ఞాన కేంద్రాల వార్షిక జోనల్ వర్క్ షాప్ 2024-25 లో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ వర్క్ షాప్ లో జోన్ 10 లో ఉన్న 72 కృషి విజ్ఞాన కేంద్రాలు పాల్గొన్నాయని, ఇందులో రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ కార్యక్రమాలు నిర్వహించడంలో జోనల్ లెవెల్ లో మొదటి స్థానంలో నిలిచి అవార్డు అందుకున్నదన్నారు. అదే విధంగా మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఇన్ హార్టికల్చర్ కార్యక్రమాన్ని రైతుల్లో తీసుకెళ్లి వారి ఆర్థిక అభివృద్ధికి కృషీ చేసిన విభాగంలో మరో అవార్డును గెలుచుకున్నట్లు తెలిపారు. రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రంకు రెండు అవార్డులు రావడం చాలా సంతోషకరమని, దీనికి విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ బి.నీరజ ప్రభాకర్, విస్తరణ సంచాలకులు, విశ్వవిద్యాలయం అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, స్టాఫ్, అలాగే గ్రామ పంచాయతీల రైతుల యొక్క సహకారంతో ఇది సాధ్యమైందని తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం పెద్దపల్లి జిల్లా రైతాంగానికి వ్యవసాయ అనుబంధ రంగాలలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, మేలైన విత్తనాలను అధిక దిగుబడినిచ్చే పండ్ల, పూల మొక్కలను అందించి రైతుల అభివృద్ధికి గ్రామాలలో సహకరిస్తుందని అన్నారు. యువత, మహిళాభివృద్ధికి నైపుణ్యాలతో కూడిన శిక్షణ కార్ర్యమాలు, విలువ ఆధారిత పదార్థాల ఉత్పత్తుల తయారీ, మహిళా సంఘాల అబివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేసారు. సింగరేణి వంటి సంస్థల ద్వారా రైతులకు సేంద్రియ వ్యవసాయం ద్వారా పండ్లు, కూరగాయల పెంపకం, మహిళలకు మగ్గం, ఎంబ్రాయిడరీ, విలువ ఆధారిత పదార్థాల తయారీ వాటిపైన శిక్షణ ఏర్పాటు చేశామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రైతు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో చేపడుతూ రైతు అభివృద్ధికి తోడ్పడతామని ఏ.శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వర్షాకాలం దృష్ట్యా ముందస్తు ప్రణాళికలు చేపట్టాలి

**ప్రభుత్వ ఆసుపత్రిలో సరియైన వైద్య సేవలు అందించాలి**
**అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి**
**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**
**గోదావరిఖని , జూన్ 29, (ప్రజాజ్యోతి)**

వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాక్కాన్ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ విభాగాల



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, పోలీసు, ఆరోగ్య,కరెంటు, మున్సిపల్, ఎన్టిపిసి,సింగరేణి, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ నిర్వహణపై పోలీస్ శాఖతో సమావేశం నిర్వహించారు. ప్రారంభించిన అభివృద్ధి పనుల కార్యక్రమాలను ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తుగానే ప్రధాన నాళాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలని, వర్షపు నీటి సరఫరా నాలాల గుండా ప్రవహిస్తే లోతట్టు ప్రాంతాలు జలమయం కావని ముందస్తు చర్యలు చేపట్టాలని, వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు వైద్య సదుపాయాలలో ఎటువంటి ఆటంకం కలగవద్దని, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఆదేశించారు. ఎన్టిపిసి ,సింగరేణి, ఆర్-ఎఫ్ సి ఎల్ అధికారులతో పాటు సంబంధిత ఆయా విభాగాల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## నేడు కరీంనగర్ లో వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఇన్సులేషన్ కార్యక్రమం

**సుల్తానాబాద్ జూన్ 29 (ప్రజా జ్యోతి)**



శనివారం సుల్తానాబాద్ ప్రభు త్వ జూనియర్ కళాశాల మై దానం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ఆదివారం జరిగే వా కర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఇన్సులేషన్ కార్యక్రమం పోస్టర్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ డిప్యూటీ గవ ర్నర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఎ.వెంకట్ రెడ్డి లు సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ వారి నిర్వహణలోఅన్నమనేని గార్డెన్ కోతి రా%శీ%పూర్ లో నూతన వాకర్స్ అసోసియేషన్ ఏర్పడిన వారికి సన్మానం కార్యక్రమం నిర్వహించ బడునని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ము ఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయ ణ పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు వెంకటేశ్వర్రావు,కేసిమూర్తి, మల్లారెడ్డి, రవి, ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ డాక్టర్ ఐల రమేష్, కొమురవెల్లి భాస్కర్, యూనివర్సిటీ అథ్లెటిక్స్ క్రీడాకారుడు చొప్పరి సుమన్, వెంకటేశ్వర రావు, కొమ్ము జగన్ సంపత్ రెడ్డి,వేముల రాజమౌళి ఎలగందుల మల్లేశం, సుంక వేణు కొలిపాక రవి, తోపాటు వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రతి ఊరికో మీ సేవా కేంద్రం


మొదటి పేజీ తరువాయి

ఇందుకోసం అవసరమైన నిధులు, బ్యాంకుల ద్వారా రూ. 2.50 లక్షల రుణాన్ని అందజేయనుంది. ఇంటర్ పాసైన మహిళలను అర్హులుగా మీసేవ ఆపరేటర్లుగా ఎంపిక చేసి, వారికి నెలపాటు శిక్షణ ఇచ్చి ఆగస్టు 15లోగా ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఊర్లో, గ్రామ పంచాయతీ, అంగన్,వాడీ, ప్రభుత్వ పాఠశాల, ఇతర భవనాల్లో మీసేవ కేంద్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

## బొగ్గు బ్లాక్ లు సింగరేణికి వచ్చేలా కేంద్రం పై ఒత్తిడి తేవాలి

**సింగరేణి సీఎండి కి సిఐటియు వినతి**
**గోదావరిఖని , జూన్ 29, (ప్రజాజ్యోతి)**

రాష్ట్రం లోని 4బొగ్గు బ్లాక్ లు సింగరేణికి వచ్చేలా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు,సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్,నాయకులు బాలాజి, రాములు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ను కలిసి వినతిపత్రం అందజేశారు.కేంద్ర ప్రభుత్వం ఈనెల 21న దేశవ్యాప్తంగా 61 బొగ్గు బావులను వేల వేస్తూ ప్రక్రియ ప్రారంభించిందని, ఇందులో సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కూడా వేలంలో పెట్టారని.కేంద్రం సింగరేణికి శ్రావణపల్లి బ్లాక్ కేటాయించే విధంగా ఒత్తిడి తీసుకొని రావాలని వినతి పత్రం లో కోరారు.మినరల్ మైన్స్ డెవలమ్మెంట్ రెగ్యులేషన్ చట్టం లో సెక్షన్ 17 ఏ ప్రకారం కేంద్రం బొగ్గు బావులను రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించడానికి అవకాశం ఉందని గుర్తు చేశారు. రానున్న 10 ఏళ్ల లో సగం సింగరేణి బొగ్గు బావులు మూతపడే పరిస్థితి ఉందని, కొత్త బావులు సాధించాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సింగరేణి ప్రతి ఏడాది రూ.8000 కోట్లు వివిధ రూపల్లో చెల్లిస్తుందని,ఇలాంటి సంస్థను ప్రైవేట్ వారి చేతుల్లో పెట్టవద్దని కోరారు. సింగరేణికి జేన్ కో, ట్రాన్స్ కో దగ్గర నుంచి రావలసిన రూ.30,000 కోట్లు బకాయిలు వసులు చేయాలని వినతి పత్రం లో విజ్ఞప్తి చేశారు .స్పందించిన చైర్మన్ అండ్ ఎండీ బలరాం మాట్లాడుతూ కేంద్ర గనుల శాఖ మంత్రికి బొగ్గు బావులు కేటాయించాలని ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేశామన్నారు. గతంలో బొగ్గు బ్లాకులను ప్రైవేట్ వారికి ఇవ్వడం వలన నష్టపోయమన్నారు.కోయగూడెం, సత్తుపల్లి, బ్లాకులను పొందలేక పోయామని వాపోయారు.కేంద్రం సింగరేణికి కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# బుక్స్ స్టాల్ లో కార్పొరేషన్ అధికారులు తనిఖీలు

**అనుమతి లేకుండా పుస్తకాల విక్రయం పై జరిమానా**

**గోదావరిఖని , జూన్ 29, (ప్రజాజ్యోతి)**

డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా అనధికారిక%శీ%గా పుస్తకాలు విక్రయిస్తున్న బుక్ స్టాల్ నిర్వాహకులకు మునిసిపల్ అధికారులుషన్ శనివారం జరిమానా విధించారు. పవర్ హౌస్ కాలనీ లో ఒక నివాసగృహంలో పుస్తకాలు నిలువ చేసి శ్రీ స్టూడెంట్ బుక్ పాయింట్ పేరుతో విక్రయాలు జరుపుతూ మీ సేవలో డి అండ్ ఓ లైసెన్స్ కోసం నగర పాలక సంస్థ కు దరఖాస్తూ చేసుకున్నారు.హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ,శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వెళ్లారు. నిర్వాహకులు లైసెన్స్ కోసం ఆన్లైన్ లో తప్పుడు కొలతలు నవోదు చేసినట్లుగా గుర్తించారు.దీంతో నిర్వాహకులకు తెలంగాణ మునిసిపల్ చట్టం-2019 ప్రకారం నిర్ణీత రుసుముకు 25 రెట్ల రూ 13,500/- జరిమానా విధించారు.నివాస ప్రాంతంలో వ్యాపార నిర్వహణ,




లైసెన్స్ కోసం ఆన్ లైన్ లో తప్పుడు కొలతలు నవోదు చేయడం కారణంగా పుస్తకాల దుకాణానికి జరిమానా విధించినట్లు నగర ప్లెక్స్ సంస్థ అధికారి కిరణ్ తెలిపారు.

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా మాటేటి సంజీవ్ కుమార్







**సుల్తానాబాద్, జూన్ 29 ( ప్రజా జ్యోతి ):** సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా మాటేటి సంజీవ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ 23వ ప్రతిష్టాపన మహోత్సవం లో భాగంగా స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం సాయంత్రం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ జిల్లా గవర్నర్ లయన్ చిదుర సురేష్ నూతన అధ్యక్షులుగా లయన్ మాటేటి సంజీవ్ కుమార్, కార్యదర్శిగా పిట్టల వెంకటేష్, కోశాధికారిగా పూసాల సాంబమూర్తి,ఇతర కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి చిదుర సురేష్ మాట్లాడుతూ సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, కంటిచూపు లేనివారికి ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేసి అంధులకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించినారని అభినందించారు. అలాగే నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మరిన్ని ఉత్తమ సేవలు చేస్తూ క్లబ్ యొక్క ఔన్నత్యాన్ని పెంపొందించాలని కోరారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న కాలంలో క్లబ్ సభ్యుల సమన్వయంతో చక్కటి సేవా కార్యక్రమాలను చేపడుతూ జిల్లాలోనే ఉత్తమ క్లబ్ గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ చిదుర సురేష్, రీజియన్ చైర్మన్ గాలిపెల్లి వెంకట్, జోన్ చైర్మన్ వేముల విష్ణుమూర్తి, జి ఎల్ టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, కొండ రాంబాబు, సుధాకర్, కార్యవర్గ సభ్యులు దీకొండ భూమేష్, గజభీంకార్ జగన్, నవీన్, సంపత్ నూతనంగా చేరిన 10 మంది సభ్యులతో పాటు పాఠశాల డైరెక్టర్ క్రిష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారానికి

# కట్టుదిట్టమైన చర్యలు

**సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్**

**పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమీషనర్**

**పెద్దపల్లి / సుల్తానాబాద్ జూన్ 29 (ప్రజా జ్యోతి)** జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న




అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**భీంగల్, జూన్ 29 ప్రజాజ్యోతి**




భీంగల్ సీఐ గా బాధ్యతలు తీసుకున్న నవీన్ కుమార్ ను శనివారం భీంగల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలిశారు. బాధ్యతలు తీసుకున్న సీఐ ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. సీఐ ని కలిసిన వారిలో బాల్కొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర బాబు, శ్రీరామ్ రవి, భాస్కర్, విక్రమ్, భోజ రాకేష్ తదితరులు ఉన్నారు. పిప్రి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు అరిగేల జనార్దన్, వెన్నెల సందీప్, గొల్ల లింబన్న సీఐ ని కలిసిన వారిలో ఉన్నారు.

# పలు కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**భీమ్ గల్ జూన్ 29 ప్రజాజ్యోతి**





ఇటీవల మరణించిన పలు కుటుంబాల సభ్యులను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని మెండోరా కు చెందిన కంటం బాలకృష్ణ, కంటం భూపతి తో పాటు భీంగల్ పట్టణంలోని శేవ్వ స్వప్న కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆయన వెంట భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, బాల్కొండ, మెండోరా మండలాల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ముత్యం రెడ్డి, డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, బాల్కొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర బాబు, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు అనంత్ రావు, గోపాల్ నాయక్, వాక మహేష్, పల్లె శేఖర్, నల్లూరి శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, సతీష్, రాజేష్, గంగాధర్, కిషన్, రాజేశ్వర్, శివ, సాగర్, రవి, మల్లేష్, ప్రవీణ్, మాలవత్ రవి, లింబాద్రి తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికుల

# పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలి

**బోధన్,జూన్ 29(ప్రజా జ్యోతి) :** బోధన్ మున్సిపల్ కార్మికుల పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు నాయకులు మల్లేష్ మాట్లాడుతూ కార్మికులకు పిఆర్సి బకాయిలను ఏరియర్స్ ను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే మే డే పనులను కూడా అమలు చేయలేదని అన్నారు. పారిశుద్ధ కార్మికులకు పనిముట్లు ఇవ్వకపోవడంతో వారి సొంత డబ్బులతో కార్మికులు చీపురులను కొనుగోలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిషత్ మోహన్ మున్సిపల్ కార్మిక నాయకులు గంగామని పోశెట్టి, అబ్బయ్య, భూమయ్య సాయిలు,రాజు, సాయవ్వ, పోశవ్వ,లక్ష్మి, రాజు, శంకర్,గంగారం తదితరులు పాల్గొన్నారు.